7339577/2023/PAROLES-HRC-HOM01

**ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వము**

**సంక్షిప్తి**

ఖైదీలు – కేంద్ర కారాగారం, నెల్లూరు, యస్.పి.యస్.ఆర్ నెల్లూరు జిల్లా – బాచిన వెంకట రావు S/o సుబ్బారావు, ఖైదీ నెంబర్.6125, పెరోలు (15) రోజులు పొడగింపు - ఉత్తర్వుల మంజూరు చేయడమైనది.

---

**ఆంతరంగిక ( పెరోలు & హెచ్ ఆర్ సి ) శాఖ**

**జి.ఓ.ఆర్.టి.నెంబర్.498**

**తేది: 09.05.2023**

ఈ క్రింది వాటిని చూడండి:-

1. ప్రభుత్వ జి.ఓ.ఆర్.టి.నెంబర్.192, ఆంతరంగిక (పెరోలు & హెచ్ ఆర్ సి) శాఖ, తేది:16.02.2023.
2. ప్రభుత్వ జి.ఓ.ఆర్.టి.నెంబర్.412, ఆంతరంగిక (పెరోలు & హెచ్ ఆర్ సి) శాఖ, తేది:13.04.2023.
3. బాచిన వెంకట రావు S/o సుబ్బారావు, ఖైదీ నెంబర్.6125, కేంద్రకారాగారం, నెల్లూరు వారి యొక్క దరఖాస్తును, శ్రీ కొమ్మూరి కనకారావు, A.P. మాదిగ వెల్ఫేర్ కో-ఆపరేటివ్ ఫైనాన్స్ కార్పొరేషన్ లిమిటెడ్ వారి ద్వార, తేది:29.03.2023.

-000-

ఉత్తరువు :-

1973, క్రిమినలు ప్రొసీజరు కోడు (1974లో 2వ కేంద్ర చట్టం) లోని 432వ విభాగం ద్వారా లభ్యమైన అధికారాలను పురస్కరించుకొని ప్రభుత్వ ప్రత్యేక కేసుగా భావించి **ఏ.పి.ప్రిజన్ రూల్స్, 1981 లోని రూల్ 17 మరియు రూల్ 21 ని సడలిస్తూ**, కేంద్ర కారాగారం, నెల్లూరు, యస్.పి.యస్.ఆర్ నెల్లూరు జిల్లా జైలులో వుంచిన బాచిన వెంకట రావు S/o సుబ్బారావు, ఖైదీ నెంబర్.6125, శిక్ష పడిన ఖైదీకి అమలు చేయాల్సిన శిక్షను పైన పేర్కొన్న **జి.ఓ.ఆర్.టి.నెంబర్.412, ఆంతరంగిక (పెరోలు & హెచ్ ఆర్ సి) శాఖ, తేది: 13.04.2023** లో మంజూరయిన పెరోలు కాలం ముగిసిన తేదీ నుండి **09.05.2023 నుండి 23.05.2023 అనగా (15) రోజులు** వరకు అమలు కాకుండా ఇందుమూలంగా నిలుపుదల చేయడమయినది మరియు తదుపరి పెరోలు పొడగింపు ఉత్తర్యులు ఇవ్వబడవు. ఈ నిలుపుదల ఆయన మీద ఎలాంటి ప్రాతికూల నివేదిక లేకుండా వుండడం, తదితర మామూలు నిబంధనలకు లోబడివుండాలి. గడువు తేదీనాడు ఆయన కారాగారానికి రిపోర్టు చేయవలసినదిగా ఆదేశించడమైనది.

2. పై ఖైదీ, గడువు తేదీనాడు కారాగారానికి వచ్చి తనకు తాను లొంగిపోనియెడల, ఆయనను అరెస్టుచేసి కారాగారానికి పంపవలసినదిగా **సూపరింటెండెంటు ఆఫ్ పోలీసు, బాపట్ల జిల్లా** వారిని ఆదేశించడమైనది.

**( ఆంధ్ర ప్రదేశ్ గవర్నరు ఉత్తరువు క్రింద, వారి పేరిట )**

**హరీష్ కుమార్ గుప్త**

**ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి**

ఈ క్రింది వారికి :-

సూపరింటెండెంటు ఆఫ్ జైల్స్, కేంద్ర కారాగారం, నెల్లూరు, యస్.పి.యస్.ఆర్ నెల్లూరు జిల్లా.

సూపరింటెండెంటు ఆఫ్ పోలీసు, బాపట్ల, బాపట్ల జిల్లా.

జిల్లా ప్రొబేషను అధికారి, బాలల సంక్షేమం,సంస్కరణలు, సర్వీసులు

మరియు వీధి బాలల సంక్షేమ శాఖ, తెనాలి, బాపట్ల జిల్లా.

జైళ్ళ మరియు సంస్కరణ సేవల డైరెక్టర్ జనరల్, సి.ఎన్.ఆర్ పారడైస్, ఎన్.హెచ్-5, సర్వీసు రోడ్,

తెనాలి ఫ్లైఓవర్ జంక్షన్, మంగళగిరి,గుంటూరు జిల్లా-522503,ఆంధ్ర ప్రదేశ్.

నకలు ప్రతి : బాచిన వెంకట రావు S/o సుబ్బారావు, ఖైదీ నెంబర్.6125,

J.పంగలూరు – గ్రామం & మండలం, బాపట్ల జిల్లా.

మినిస్టర్ పేషి/ఓపి/ఎస్ ఎఫ్/ఎస్ సి

**// ఉత్తరువు ద్వారా పంపడమైనది //**

విభాగాధికారి